నగరాభివృద్ధికి నిధుల వర్షం

అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా


24వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బిగాల, మేయర్ నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు తోడ్పాటును అందించేందుకు నిధుల వర్షం కురిపిస్తోందిని, ఇందులో భాగంగా నగరానికి సైతం నిధులు కేటాయించిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. నగరంలోని పలు డివిజన్‌లల్లో అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని, వేగంగా పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.మేయర్ నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, మాజీ సుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సిర్ప రాజు, మురళి, కార్పొరేటర్లు ఇందిరా, మధు, సుమిత్ర, వైష్ణవి, మమత పాల్గొన్నారు.

కురుమ సంఘ భవనాల నిర్మాణాలకు నిధులు..
నగరంలో కురుమ సంఘాల భవన నిర్మాణాలకు రూ. 35లక్షలు నిధులు మంజూరు చేసినట్లు అర్బన్ ఎమ్మెల్యే బిగాల తెలిపారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 7 కురుమ సంఘాల కోసం రూ. 5లక్షల చొప్పునమొత్తం రూ. 35లక్షలకు సంబంధించి నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. కార్పొరేటర్ మధు, మాజీ కార్పొరేటర్ లక్ష్మణ్, నాయకులు నర్సింహ, సంతోష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వెంటనే రుణమాఫీ చేయాలి



సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. ఈమేరకు సిరికొండలో శనివారం తహసీల్దార్ రవీందర్‌రావుకు ఆయన వినతిపత్రం అందజేశారు. అలాగే రేషన్ కార్డుదారులకు ఈ–కేవైసీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు బాలయ్య, కారల్‌మార్క్స్, భూమేష్, సంజీవ్, పద్మ, గులాంహుస్సేన్, శివరాజు, ఊశన్న పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశానికి అధికారులందరినీ పిలవాలి



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఈ నెల 4న నిర్వహించనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఆయా శాఖల అధికారులందరినీ పిలిపించాలని బీజేపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు మున్సిపల్ శాఖ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. నగరంలోని సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించడం జరుగుతుందన్నారు. అందుకే ఆయా శాఖాల అధికారులను పిలిపించాలన్నారు. ఫ్లోర్ లీడర్ స్రవంతి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, కార్పొరేటర్లు ప్రవళిక, విజయ్ పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికులకు వైద్యపరీక్షలు




నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో శనివారం మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు మేయర్ నీతూ కిరన్ తెలిపారు. శిబిరాన్ని మేయర్ నీతూ కిరణ్ ప్రారంభించి, మాట్లాడారు. కార్మికులందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోని ఉచితంగా మందులు తీసుకోవాలన్నారు. ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజీత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆల్‌పిషా ఆస్పత్రికి నిధులు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆల్‌పిషా ఆస్పత్రి వెల్ఫేర్ సొసైటీకి ఎమ్మెల్సీ కవిత రూ. 50లక్షల నిధులు మంజూరు చేశారని సొసైటీ నిర్వాహకులు హైమద్ అబ్దులజీమ్ తెలిపారు. మాలపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని పేదలకు వైద్య సేవలు అందించడానికి ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాయకులు రషీద్‌అరీఫ్, మంజూర్ ఉద్దిన్, ఎండీ గౌస్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



సుభాష్‌నగర్: రాష్ట్రంలోని 32మంది తెలంగాణ ఈ–పంచాయతీ టెక్నికల్ వింగ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, 1619 మంది ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేల్ అమల్జేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని ధర్నా చౌక్‌లో ప్రాజెక్ట్ మేనేజర్లు, ఆపరేటర్లు చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. సమ్మెకు మధుసూదన్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులు, సహకారాలు తమ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలన్నారు.

కొనసాగుతున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నిరసన

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన శనివారం 12వ రోజు కొనసాగింది. ఔట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే 7నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు.

‘రూరల్’లో బాజిరెడ్డి గెలుపు ఖాయం

- ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్
- బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మంచిప్ప గ్రామస్తులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపును ఎవరూ ఆపలేరని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన ముదిరాజ్, మాదిగ, గిరిజనులు సుమారు 200 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి శనివారం రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్ మాట్లాడుతూ.. త్వరలో మంచిప్పలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని బాజిరెడ్డి గోవర్ధన్ ఆవిష్కరిస్తారని తెలిపారు. ప్రాజెక్ట్ గురించి బాజిరెడ్డి స్పందిస్తారని, ఆయన ఎప్పటికీ ప్రజల మనిషని జగన్ పేర్కొన్నారు. నాయకులు మొచ్చ శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, నరేష్ నాయక్, కన్నీరాం, కోర్వ దేవేందర్, సర్పంచ్ సిద్దార్థ, ఉపసర్పంచ్ జగదీశ్, కోఆప్షన్ అజీమ్, గాంధారి శ్రీనివాస్, సాయిరాం, అంబర్‌సింగ్, లక్ష్మణ్, పోలీస్ పోతన్న, డప్పు లక్ష్మీ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
డిచ్‌పల్లి: నగరంలోని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, సుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి పంపిణీ చేశారు. డిచ్‌పల్లి తహసీల్దార్ రాజేందర్, ఆర్‌ఐ సంతోష్, జెడ్పీటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణ, మోహన్ రెడ్డి, పద్మారావు, నడిపన్న, సంతోష్, రాజేశ్, యూసుఫ్, అమీర్, తారాసింగ్, అంబర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి



మోపాల్‌లో మాట్లాడుతున్న భూపతిరెడ్డి.. ఇందల్వాయిలో నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఆశావర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, లేదంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే డిమాండ్లను నెరవేరుస్తామని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆశావర్కర్ల సమ్మెకు శనివారం ఆయన మద్దతు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధమయ్యారని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, నాయకులు సాయిరెడ్డి, రాజేంద్రప్రసాద్, రామర్తి గంగారెడ్డి, రవి, రవీందర్‌రెడ్డి, లింగన్న, యూసుఫ్, నరేష్, అనిల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో..
ఇందల్వాయి: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఆశావర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గణేశ్ నిమజ్జనం



సిరికొండ/ధర్పల్లి: సిరికొండ, ధర్పల్లి మండలాల్లో గణనాథుల నిమజ్జనం శనివారం ముగిశాయి. అంతకుముందు గణేశ్ మండపాల నిర్వాహకులు వినాయకుడి విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించి, నృత్యాలు చేశారు. అనంతరం స్థానిక చెరువుల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. పోలీసుల బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

సొసైటీ పరిధిలో గోదాంల నిర్మాణం


డిచ్‌పల్లి మాట్లాడుతున్న చైర్మన్ గజవాడ జైపాల్

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) పరిధిలోని వివిధ గ్రామాల్లో రూ.2కోట్ల 40లక్షలతో గోదాంలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ప్రహరీలు నిర్మించనున్నట్లు సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్ తెలిపారు. మండలకేంద్రంలో శనివారం సొసైటీ మహాజన సభ నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో గోదాంలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ప్రహరీల నిర్మాణానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడంపై చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ.. త్వరలోనే రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహిస్తామన్నారు. అనంతరం సొసైటీ జమా, ఖర్చుల నివేదికలను కార్యదర్శి కిషన్ సభలో వివరించారు. వైస్ చైర్మన్ చిన్నగంగారాం, డైరెక్టర్లు నర్సింలు, బాలమల్లు సాయిలు, దాసరి రమేష్, అంకం లత, లంబాని హరిచంద్, పడిగెల గంగారెడ్డి, సిబ్బంది ఓస సాయిలు, ప్రశాంత్, శ్రీకాంత్, నరేష్, లక్ష్మన్, రవీందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



సిరికొండలో పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు.. జక్రాన్‌పల్లిలో..

సిరికొండ/జక్రాన్‌పల్లి: తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు పలు మండలాల్లో వారు చేపట్టిన సమ్మె శనివారం 20వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా అంగన్‌వాడీలు పొర్లు దండాలు పెడుతూ, నిరసన తెలిపారు. సిబ్బంది జయంతి, భాగ్యలక్ష్మీ, సునీత, పుష్ప, రజిత, గంగాజమున, గోదావరి పాల్గొన్నారు.

షీటీంకు సమాచారం అందించాలి



ఆర్మూర్‌టౌన్: మహిళలతో అసభ్యంగా ప్రవర్తించే, ఈవ్ టీజింగ్ పాల్పడే వారి సమాచారా న్ని షీటీంకు అందించాలని ఎస్సై అంజమ్మ అ న్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురు కుల కళాశాలలో శనివారం విద్యార్థినులకు సై బర్ నేరాలపై ఆమె అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే షీటీంకు సమాచారం అందించాలని, పే ర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. షీటీం (87126 59795) లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీ టీం పోలీసులకు ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. హెడ్‌కానిస్టే బుల్ ముత్యంరావు, కానిస్టేబుళ్లు, విఘ్నేశ్, సుమతి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తి ఉంటే చేనేతపై శిక్షణ

రుద్రూర్: ఆసక్తి గల వారికి చేనేత వృత్తిపై శిక్షణ ఇప్పించాలని చేనేత సంఘం మహాజన సభలో సభ్యులు తీర్మానించారు. రుద్రూర్‌లో శనివారం చేనేత సహకార సంఘం 71వ మహాజన సభను సంఘ అధ్యక్షుడు మోత్కూరి నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అర్ధ సంవత్సరం జమా, ఖర్చులను సభకు సమర్పించి సభ్యుల ఆమోదం తీసుకున్నారు. 2003– 24 అంచనా బడ్జెట్ ఆమోదంపై చర్చించారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని తీర్మానించారు. సంఘ ఉపాధ్యక్షుడు గోనే దత్తాత్రి, డైరెక్టర్లు పోశెట్టి, శంకర్, గణేష్, లక్ష్మి, మాజీ డైరెక్టర్లు పోతన్న, గంగారాం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు 24గంటల్లో రుణాలు



నిజామాబాద్‌నాగారం: మహిళా సంఘాల సభ్యులు రుణాలు కోసం ఆన్‌లైన్‌లో దరఖాసుకున్న 24గంటల్లోనే రుణాలు అందిస్తామని స్త్రీనిధి బ్యాంకు జోనల్ మేనేజర్ అనంత కిషోర్ తెలిపారు. నగరంలోని పాత అంబేడ్కర్ భవనంలో శనివారం మహిళ సంఘాల సభ్యులకు రుణాల మంజూరు ఆన్‌లైన్ విధానంపై మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు. మహిళ సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని కోరారు. మున్సిపల్ టౌన్ ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఆర్‌ఎం రాందాస్, మేనేజర్ మురళి, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, టీఎంసీ శోభా, అశోక్, సరితా, సవిత, శారదా, లావణ్య, హారిక పాల్గొన్నారు.

ముప్కాల్ ఠాణా పరిశీలన



బాల్కొండ: ముప్కాల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆర్మూర్ ఏసీపీ జగదీష్ చందర్ తనిఖీ చేశారు. ముందుగా ఠాణాలో రికార్డులను పరిశీలించాడు. విధుల్లో ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, దేవాలయాలు, ఏటీఎంలు , బ్యాంకులవద్ద ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆయన సిబ్బందికి తెలిపారు. గంజాయి, బెల్ట్‌షాపులపై నిఘా పెట్టాలన్నారు. ఎస్సై భాస్కరాచారి, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

కులరహిత సమాజం కోసం పోరాడాలి
సిరికొండ: ప్రజలు కులరహిత సమాజం కోసం పోరాడాలని న్యూడెమోక్రసీ జిల్లా సహయ కార్యదర్శి దాసు తెలిపారు. మహత్మ జ్యోతిరావుపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. నాయకులు బాలయ్య, మార్క్స్, భూమేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ
నిజామాబాద్ రూరల్: మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో మనోహర్‌రెడ్డి, పద్మారావు ఇటీవల మృతిచెందారు. దీంతో శనివారం బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పరామర్శించారు.

నేడు బంజారా భవన్‌కు భూమిపూజ
నిజామాబాద్ రూరల్: రూరల్ మండలం పాంగ్రా గ్రామ శివారులో రూ.3కోట్లతో బంజార భవన్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేయనున్నట్ల రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు సత్యవతిరాథోడ్, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు.
ధర్పల్లి: బంజారా భవన్ భూమిపూజకు జిల్లాలోని అన్ని తండాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆలిండియా బంజారా సేవా సంఘం (ఏఐబీఎస్‌ఎస్) జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ధరావత్ గోపాల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ధర్పల్లి మండలంలో ఆహ్వాన పత్రాలు అందజేసి ప్రచారం నిర్వహించారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు
ఇందల్వాయి: మండలంలోని దేవితండా జీపీ కార్యదర్శి శ్వేత విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, అవినీతికి పాల్పడుతుందని గ్రామానికి చెందిన పలువురు యువకులు జిల్లా పంచాయతీ అధికారి జయసుధకు శనివారం ఫిర్యాదు చేశారు. కార్యదర్శిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఖేలో ఇండియా కోచ్‌కు సనాన్మం
నిజామాబాద్‌నాగారం: ఖేలో ఇండియా కోచ్ కుర్మి జిల్లాకు వచ్చిన సందర్భంగా అర్చరీ కోచ్ మురళి శనివారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

శంభుని గుడి చైర్మన్‌గా లింగం?
నిజామాబాద్ సిటీ: నగరంలోని ప్రముఖ శివాలయం శంభుని గుడి చైర్మన్‌గా శివాజీనగర్‌కు చెందిన గాండ్ల లింగం నియమితులు కానున్నారు. ఈ మేరకు ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు జారీచేయనుంది. ప్రస్తుతం చైర్మన్ పదవి ఖాళీగా ఉంది. గాండ్ల లింగం ప్రస్తుతం శివాజీనగర్ మున్నురుకాపు సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

కోదండ రామాలయంలో అన్నప్రసాదం



నిజామాబాద్ సిటీ: నగరంలోని కోదండ రామాలయంలో శనివారం రాజరాజేశ్వరి పౌర్ణమి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు కొమ్మ సుధాకర్ గుప్తా, మోటూరి వెంకటేశంగుప్తా, ప్రకాశంగుప్తా, నాగేందర్ గుప్తా పాల్గొన్నారు.

కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలి
నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ కళాశాల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వంశీకి వినతిపత్రం అందజేశారు. కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాహ్నవి, తిరుమలేష్, నాయకులు మహేష్, మానస్ కుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన



మోపాల్: మండల కేంద్రంలోని కేజీబీవీలో రాజ్యాంగ ప్రచార ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగంపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఐక్యవేదిక ప్రతినిధి నర్రా రామారావు, ప్రతినిధులు కోయ్యేడి నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ సభను జయప్రదం చేయాలి



సుభాష్‌నగర్: నగరంలో ఈనెల 3న జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి విజయరామారావు కోరారు. ఈమేరకు శనివారం ఆయన నగరంలోని పలు మండల సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభకు అర్బన్ నుంచి 20,000 మంది జన సమీకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, జిల్లా ఉపాధ్యక్షుడు నాగొల్ల లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, బంటు రాము, పుట్ట వీరేందర్, రోషన్ లాల్‌బొర తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



బోధన్‌టౌన్(బోధన్): ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆర్‌ఎంవో వైద్యుడు రహీం పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుద్య ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.

ఆర్మూర్‌లో..
ఆర్మూర్‌టౌన్: పట్టణంలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పుర మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహన్ మాట్లా డుతూ.. స్వచ్ఛత కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని, అక్టోబర్ 2వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

నందిపేట్ మండలంలో..
నందిపేట(ఆర్మూర్): మండలంలోని వన్నెల్ కే గ్రా మంలో శనివారం నందిపేట పీహెచ్‌సీ వైద్యురాలు సృజన సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన క ల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,750	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,083		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	25	50
వంకాయ	40	60	బీట్‌రూట్	25	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	35	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	స్కంద (తెలుగు)- 10.10, 1.10, 7.15, 10.15 ; జవాన్ (తెలుగు) - 4.15
స్క్రీన్-2	పెదకాపు-1 (తెలుగు) - 10.30 చంద్రముఖి-2 (తెలుగు) - 1.20 ఫుక్రే-3 (హిందీ) - 4.30 పెదకాపు-1 - 7.20,10.20
స్క్రీన్-3	చంద్రముఖి-2 (తెలుగు) - 10.40, 4.40, 7.40, 10.45 ; జవాన్(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	చంద్రముఖి-2 (తెలుగు) - 11.40, 6.25 ; జవాన్(హిందీ)- 3.00 9.45
స్క్రీన్-2	పెదకాపు-1 (తెలుగు) - 12.30, 7.10 స్కంద (తెలుగు) - 3.40, 10.20
స్క్రీన్-3	ది వాకేన్ వార్ (హిందీ) - 12.05, 6.40, 10.05 ; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి (తెలుగు) - 3.30
స్క్రీన్-4	ఫుక్రే- 3 (హిందీ) - 12.15, 3.30, 6.45
దేవి	పెదకాపు-1 (తెలుగు)
నటరాజ్	ఫుక్రే - 3 (హిందీ)
లలితామహల్	చంద్రముఖి-2 (తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)